కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :162 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | గురువారం 15-10-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం: మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్టోబర్14: రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

అక్టోబర్ 24న హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ



హైదరాబాద్, తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జాతీయ స్థాయిలో బలప్రదర్శనకు కాంగ్రెస్ అధిష్ఠానం రంగం సిద్ధం చేస్తోంది. ఈ నెల 24వ తేదీన విపక్ష 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో నగరంలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. రాబోయే రాజకీయ సమీకరణాలు, ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టడమే లక్ష్యంగా సుమారు లక్ష మంది జనసమీకరణతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నేతలు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారు. సభా వేదిక ఎంపిక, రవాణా, భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే పీసీసీ ముఖ్య నేతలు, మంత్రులు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి సమన్వయం చేసుకుంటున్నారు. ఈ ప్రతిష్టాత్మక బహిరంగ సభకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తో పాటు ఇండియా కూటమిలోని జాతీయ స్థాయి అగ్రనేతలు, ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా విపక్షాలను ఏకతాటి పైకి తెస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదంతో సాగుతున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్ సభను అత్యంత కీలక మైలురాయి గా మలచాలని కూటమి నేతలు భావిస్తున్నారు. ఈ సభ ద్వారా అటు జాతీయ స్థాయి రాజకీయాలతో పాటు ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపేలా అగ్రనేతల ప్రసంగాలు ఉండనున్నాయి.

'కాక్రోచ్'పై కాదు.. సమస్యలపై దృష్టిపెట్టండి: కేంద్రంపై అభిజీత్ దీప్కే విమర్శలు

న్యూఢిల్లీ,కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమ పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు 5 రోజుల కస్టడీ విధించడాన్ని తప్పుబట్టారు. త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించినందుకు వారిని తిహాడ్ జైలుకు తరలించారని ఆరోపించారు. నిరసన తెలపడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు అని, దానిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ప్రజాస్వామ్యం, ఓటు పరిరక్షణ కోసమే తాము ఉద్యమం చేస్తున్నట్లు స్పష్టం చేశారు."మోదీజీ.. మీరు దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించాలనుకుంటే, దానిని అధికారికంగా ప్రకటించండి. అంతేగానీ అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని చూడకండి. నాటి ఎమర్జెన్సీ సమయంలో కూడా పరిస్థితులు ఇంత దారుణంగా లేవు. ఉద్యమాలు చేయడం తప్పా? కేంద్రం దృష్టి సారించాల్సిన సమస్యలు, అంశాలు దేశంలో ఎన్నో ఉన్నాయి. సర్ ప్రక్రియను అన్ని రాష్ట్రాల్లో చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అవన్నీ వదిలేసి సీజేపీ అందోళనలపై మాత్రమే కేంద్రం దృష్టిపెట్టింది. సీజేపీ ఒక స్వతంత్ర ఉద్యమ సమూహం. అలాగని మేము ఇండియా కూటమికి వ్యతిరేకం కాదు. రెండూ ఒకే లక్ష్యం కోసం పని చేస్తున్నాయి" అని అభిజీత్ పేర్కొన్నారు.



ఇండియా బ్లాక్ నేతలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు..

దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సోమవారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఇండియా కూటమి నేతలపై పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఖాతాలపైనా కేసులు నమోదయ్యాయి.

బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు



హైదరాబాద్, అక్టోబర్ 14: బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తొమ్మిది జిల్లాల్లో బీఆర్ఎస్ భూములు, హోటల్స్ అన్నీ బయట పెట్టారన్నారు. తమ వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు.ఏనుగు ఎక్కి ప్రగతి భవన్‌కు వెళ్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో బందీ అయ్యారని ఎంపీ విమర్శించారు.'నా పేరు మీద అసైన్డ్ భూములు ఉన్నా, 22ఏ జాబితాలో ఉన్నా, ఇల్లీగల్ భూములు ఉన్నా అక్కడికి మీరు వెళ్లండి. అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తా.తెలంగాణ సమాజానికి నన్ను విలన్‌గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు.అమెరికాలో 6 ఏళ్ల ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు.ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే రూ. 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలంటూ హితవుపలికారు.

పోలీసులతో గొడవ.. తన బైకేకే నిప్పంటించిన వాహనదారుడు

హైదరాబాద్,ట్రాఫిక్ పోలీసులతో గొడవ జరిగింది. కోపంతో యువకుడు తన బైకు కే నిప్పంటించాడు. ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన జరిగింది. వాహన తనిఖీల్లో తనకు వాహన పత్రాలు లేకపోవడంతో పోలీసులతో సదరు యువకు గు అజామ్ వాగ్వాదానికి దిగాడు. ఎస్ఐతో గొడవ తర్వాత బైక్‌కు నిప్పంటించాడు. మంటల్లో బైకు పాక్షికంగా దగ్ధమైయింది.

తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తాం..



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన 'సమాఖ్య-2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువత, పారిశ్రామికాభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు,దేశ అభివృద్ధిపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి కొత్త వాణిజ్య జట్టాలపై అవగాహన కల్పించడం ఎంతైనా అవసరమని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, చట్టాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు ఎదగడంతో పాటు సమాజానికి ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఎలాన్ మస్క్‌తో పోటీపడుతున్న భారత యువత..

అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపడంలో మన దేశ యువత ఎలాన్ మస్క్‌తో పోటీ పడుతోందని సీఎం కొనియాడారు. దేశానికి 2047 చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ చెబుతుంటారని, స్వాతంత్ర్య శత జయంతి ఉత్సవాల నాటికి భారత్ అగ్రస్థానంలో ఉండాలని మోడీ నిర్దేశించారని గుర్తుచేశారు. జనాభా శాతాన్ని మించి తెలంగాణ రాష్ట్రం జీడీపీకి తన వంతు వాటా అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

టోక్యో, సింగపూర్‌లతో పోటీగా హైదరాబాద్ అభివృద్ధి..

400 ఏళ్లుగా హైదరాబాద్‌లో కాస్మోపాలిటిన్ వాతావరణం ఉందని, అన్ని రాష్ట్రాలు, దేశాల వారిని ఆదరించే సంస్కృతి ఇక్కడ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము టోక్యో, సింగపూర్ వంటి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో హైదరాబాద్ అభివృద్ధిలో వేగం పెరిగిందని, 'క్యూర్' పరిధిలో ఉన్న పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రధాని మోడీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 'పెరీ' పరిధిలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ, రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధిని వట్టాలెక్కించామని, పెట్టుబడుల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. 2047 కల్లా తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

పేదల సొంతింటి కల సాకారం.. పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు భూమిపూజ

మేడ్చల్ : మేడ్చల్ నియోజకవర్గంలోని పేద ప్రజల దశాబ్దాల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పోచారం ప్రాంతంలో ఎల్ఐజీ కాలనీ పక్కన ఉన్న స్థలంలో రూ. 43.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ టవర్స్' ప్రాజెక్టుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇవాళ భూమి పూజ చేశారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే అర్హులైన నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన, సురక్షితమైన ఆధునిక నివాస సదుపాయాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లుగా మంత్రులు తెలిపారు.

హౌసింగ్ బోర్డు వేగవంతమైన అడుగులు..

హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించేలా అధికారులు పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ఆధునిక నివాస సదుపాయాలు అందుబాటులోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న భారీ అద్దె ఇళ్ల భారం పూర్తిగా తొలగిపోనుంది. కేవలం ఇళ్ల నిర్మాణమే కాకుండా, లబ్ధిదారుల సౌకర్యార్థం



నాణ్యమైన మౌలిక వసతులను కల్పించడానికి హౌసింగ్ బోర్డు అధికారులు ప్రత్యేక సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సముచితమైన గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

క్లీన్ మణుగూరుగా మార్చే వరకు ఉద్యమం ఆగదు..



మణుగూరు : క్లీన్ మణుగూరుగా మార్చే వరకు ఉద్యమం ఆగదని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం మణుగూరు రోడ్ల పై వస్తున్న దుమ్ముధూళిని తొలగించాలని, దుమ్ము లేచే ప్రదేశంలో నీటిని చల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో ఒకపక్క ఇసుక లారీలు, మరోపక్క బొగ్గు లారీలు, మరోపక్క గుట్ట మల్లారంలో ఇసుక లారీలు పోయేందుకు ఏర్పాటు చేసిన రోడ్ల పై విపరీతమైన దుమ్ముధూళి వస్తుందన్నారు. ఈ దుమ్ముధూళి వల్ల ప్రజలు రోడ్ల మీదకు రావాలంటే భయపడుతున్నారని, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ముధూళి రాకుండా నీళ్లు చల్లించాలని అడిగితే తమపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పామాయిల్ తోటపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేయిస్తావంటూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు రేగా కాంతారావు ప్రశ్నలు సంధించారు. తుమ్మలచెరువులో కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్న 50 ఎకరాల భూమిలో అటవీ భూమి ఎంత ? ప్రభుత్వ భూమి ఎంత ? అనే విషయాల పై బహిరంగంగా చర్చించేందుకు నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరారు.ఇద్దరి ఆస్తుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి, వారసత్వంగా వచ్చిన ఆస్తులు, సంపాదించిన ఆస్తుల వివరాలను ప్రజల ముందు ఉంచుదామన్నారు. మొరంపల్లి బంజర, దుమ్ముగూడెం, హైదరాబాద్‌లోని భూముల వివరాలపైనా చర్చిద్దామన్నారు. మణుగూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల విక్రయాలు, ఆక్రమణల ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ వారంలో ఆరు ఎకరాల భూమికి పట్టా కోసం దరఖాస్తు చేసిన అంశాన్ని కూడా తేల్చుకుందామన్నారు. విజయనగరం ప్రాంతంలో సింగరేణి భూములకు సంబంధించి బినామీ పేర్లతో జరిగినట్లు ఆరోపిస్తున్న వ్యవహారాలు, గిరిజన ప్రాంతాల్లో 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల వివరాలపైనా ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశాల పై తన వద్ద వివరాలు ఉన్నాయని, ఒక్కొక్కటిగా బయటపెడతానన్నారు. దివంగత నేత పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో నిజాయితీని నిరూపించుకుందామని పాయంకు సవాల్ విసిరారు. ఎప్పుడు, ఎక్కడ, ఏ మీడియా సమక్షంలో చర్చించాలో నిర్ణయించుకునే అవకాశం పాయంకే ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ యువత గొంతును అణచలేరు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్న యువత గొంతును అణచివేయలేరని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన యువతపై కేసులు నమోదు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ నిరసనలో హిందూ, ముస్లిం, కుల భేదాలు లేవని, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అందరూ ఒకే గొంతుతో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇది భారత ప్రజల గొంతు

భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నిరసన వెనుక ఉన్న ప్రజల గొంతును గుర్తించాలని రాహుల్ గాంధీ సూచించారు. ఆ గొంతుకు వ్యతిరేకంగా నిలవొద్దని, ప్రజల అభిప్రాయాలను అణచివేయడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. దేశంలో స్వాతంత్ర్యం కూడా ఇలాంటి నిరసనలు, ఉద్యమాల ద్వారానే సాధ్యమైందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో అసమ్మతి, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణ కీలకమని స్పష్టం చేశారు.

పోలీసుల చర్యలపై విమర్శలు

నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు పోలీసుల చర్యలకు సంబంధించిన వీడియోలను రికార్డు చేసి తమకు పంపించాలని రాహుల్ గాంధీ కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారం ముగిసిన తర్వాత సేకరించిన ఆధారాలను పరిశీలించి,



సంపాదకీయం

గురువారం 15-10-2026

డిజిటల్ సార్వభౌమత్వం సాధించేదెన్నడు?

ఒక దేశం తన డేటాతో పాటు డిజిటల్ మౌలిక వసతులూ, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, నెట్‌వర్క్ వ్యవస్థలూ, సాంకేతిక నియమాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉండటం చాలా కీలకం. దీన్నే 'డిజిటల్ సార్వభౌమత్వం' అంటారు. ప్రజల వ్యక్తిగత సమాచారం, జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పురోగతిని విదేశాలు, బాహ్య శక్తుల జోక్యం నుంచి కాపాడే రక్షా కవచంగా ఇది ఉపయోగపడుతుంది. అలాంటి సంపూర్ణ సైబర్ సార్వభౌమత్వాన్ని భారత్ ఎప్పుడు సాధిస్తుంది?డిజిటల్ సార్వభౌమత్వం లేదా సైబర్ స్వయంపాలన అనేది ప్రధానంగా నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. మొదటిది, 'డేటా సావర్నిటీ'. అంటే ప్రజల వ్యక్తిగత వివరాలు, జాతీయ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని దేశంలోనే సురక్షితంగా భద్రపరచడం. తద్వారా విదేశీ ప్రభుత్వాలు క్లౌడ్ ఆధారిత నిఘా పెట్టకుండా నిరోధించగలం. 'మౌలిక వసతుల్లో స్వావలంబన' రెండోది. అంటే క్లౌడ్ డేటా సెంటర్లు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లు, కమ్యూనికేషన్ టవర్లు, శాటిలైట్ కమ్యూనికేషన్లపై స్వదేశీ నియంత్రణ ఉండటం. మూడోది, 'సాంకేతిక ఆధారిత స్వయంసమృద్ధి'. ఆపరేటింగ్ సిస్టమ్‌లు, సెమీకండక్టర్ లేదా చిప్ డిజైన్, ఏఐ మోడల్స్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ కోసం విదేశీ కంపెనీలపై ఆధారపడకుండా, స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేసుకోవడం. 'చట్టపరమైన నియంత్రణాధికారం' ఏమో నాలుగో స్తంభం. స్వదేశీ నిబంధనలను ఉల్లంఘించే విదేశీ టెక్ కంపెనీలపై ఆంక్షలు, పన్నులు విధించే చట్టపరమైన అధికారాన్ని ప్రభుత్వం కలిగి ఉండటం. ఇటువంటి కట్టుదిట్టమైన ఏర్పాట్లు లేకుంటే పౌరులూ సమాజం తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదు.

ఆదర్శం... ఈయూ విధానం!

డిజిటల్ సార్వభౌమత్వం లేకపోతే, పౌరుల వ్యక్తిగత గోప్యతకు భద్రత ఉండదు. ఆర్థిక లావాదేవీల వివరాలు, ఆరోగ్య సమాచారం, వ్యక్తిగత సంభాషణలు, రాజకీయ అభిప్రాయాలు వంటివి విదేశీ టెక్ కంపెనీలు, నిఘా సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. డిజిటల్ చెల్లింపులు, ఇ-కామర్స్, క్లౌడ్ సేవల కోసం విదేశీ కంపెనీలపై ఆధారపడితే చిన్నపాటి స్వదేశీ వ్యాపారాలు దెబ్బతినిపోతాయి. అంతర్జాతీయ వివాదాలు తలెత్తినప్పుడు ఆయా కంపెనీలు సేవలను నిలిపేస్తే దేశార్థిక వ్యవస్థ క్షణాల్లో స్తంభించిపోతుంది. విదేశీ సోషల్ మీడియా అల్గారిథమ్‌లు ఒక దేశ ఎన్నికలను దారిమళ్లించడానికీ, వివిధ సామాజిక వర్గాల మధ్య ద్వేషం పెంచడానికీ ప్రయత్నించవచ్చు. విద్యుత్ గ్రిడ్‌లు, బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లు, ఆసుపత్రులు, రవాణా వ్యవస్థలు విదేశీ సాఫ్ట్‌వేర్, క్లౌడ్‌పై ఆధారపడితే- శత్రుదేశాలు సైబర్ దాడులు, రిమోట్ ఆపరేటింగ్ సిస్టమ్‌లను ఉపయోగించి ఒక దేశాన్ని రాత్రికి రాత్రే అంధకారంలోకి నెట్టేసే ప్రమాదమూ ఉంటుంది.డిజిటల్ సార్వభౌమత్వం విషయంలో యూరోపియన్ యూనియన్(ఈయూ) అనుసరిస్తున్న పౌరహక్కుల ఆధారిత నమూనా ఎంతో ఆదర్శవంతమైనది. ఇది ప్రధానంగా వ్యక్తిగత గోప్యతకు పట్టం కడుతూ, టెక్ సంస్థల ఏకఛత్రాధిపత్యాన్ని అరికట్టడంపై దృష్టి పెడుతుంది. ప్రత్యామ్నాయ సెర్చ్ ఇంజిన్లను తొక్కిపెట్టినందుకూ, ప్రకటనలపై ఏకఛత్రాధిపత్యం చలాయించినందుకూ, వినియోగదారుల లొకేషన్‌ను ట్రాక్ చేసినందుకు గూగుల్ వంటి దిగ్గజ కంపెనీలకు భారీ జరిమానాలు విధించింది ఈయూ! తమ చట్టాలకు లోబడి నడుచుకోవాల్సిందేనని వాటికి తేల్చిచెప్పింది. చైనా, రష్యాలేమో ప్రభుత్వాలకే పూర్తి నియంత్రణ ఉండే విధానాన్ని అనుసరిస్తున్నాయి. అమెరికా మాత్రం ప్రైవేటు రంగానికీ, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిచ్చే పద్ధతిని చేపట్టింది. అయితే, ఇంటర్నెట్ స్వయంపాలనలో ఇండియా మార్గదర్శకంగా నిలుస్తోంది. ఆధార్ గుర్తింపు వ్యవస్థను నిర్మించడంతో పాటు యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను స్వదేశీ నెట్‌వర్క్ పరిధిలోకి తెచ్చింది. తద్వారా విదేశీ కార్డ్ నెట్‌వర్క్‌ల ఆధిపత్యాన్ని తగ్గించింది. ఇ-కామర్స్‌లో విదేశీ సంస్థల ఏకఛత్రాధిపత్యానికి అడ్డుకట్ట వేసింది. ప్రజల వ్యక్తిగత గోప్యత, జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని వందలాది విదేశీ యాప్‌లను నిషేధించడం ద్వారా భారత్ తన డిజిటల్ సార్వభౌమత్వాన్ని నిరూపించుకుంది. అయితే, 'డిజిటల్ వ్యక్తిగత డేటా సంరక్షణ చట్టం-2023' వీటన్నింటిలో కీలకమైనది. ఇది ప్రజలకు వ్యక్తిగత సమాచారంపై పూర్తి హక్కులను కల్పించడంతో పాటు, ఉల్లంఘనలకు పాల్పడే కంపెనీలపై రూ.250కోట్ల వరకు జరిమానాలు విధించే నిబంధనలను తీసుకొచ్చింది. అయితే, దీన్ని అనుసరించి సమాచార హక్కు చట్టాన్ని సవరించడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలు, అవినీతి ఆరోపణల రికార్డులను వ్యక్తిగత సమాచారమనే సాకుతో తిరస్కరించే అవకాశం ఏర్పడింది.

కీలక నిర్ణయాలతోనే సాధ్యం

చెప్పాలంటే, భారత్ ఇప్పటికీ స్మార్ట్‌ఫోన్లు, సర్వర్లు, టెలికాం పరికరాలు, సెమీకండక్టర్లు, చిప్‌ల కోసం విదేశాలపై ఆధారపడుతోంది. ప్రజలు, వ్యవస్థలకు సంబంధించిన డేటా చాలామటుకు క్లౌడ్ సర్వర్లలోనే నిల్వ ఉండిపోతోంది. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు అధికంగా విదేశీ ఆపరేటింగ్ సిస్టమ్‌లపైనే ఆధారపడి పనిచేస్తున్నాయి. ఏఐ రంగంలో బిగ్ లాంగ్వేజ్ మోడళ్లు, ప్రాసెసింగ్ జీపీయూల కోసం విదేశీ టెక్నాలజీపై ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సాంకేతిక వరాధీనతకు దారితీసే ప్రమాదముంది.ఇండియా సంపూర్ణ సైబర్ సార్వభౌమత్వ దేశంగా మారడానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సెమీకండక్టర్ మిషన్ ద్వారా స్వదేశీ చిప్ డిజైన్, ప్రాసెసింగ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ల స్థాపనను వేగవంతం చేయాలి. భారతీయ భాషలు, సంస్కృతిని ప్రతిబింబించే రీతిలో 'భాషిణి' వంటి స్థానిక ఏఐ మోడళ్లకు మద్దతివ్వాలి. డేటా సర్వర్లు, స్వదేశీ క్లౌడ్ వసతులను ఏర్పాటుచేసుకుని... ప్రజలు, ప్రభుత్వ డేటాను స్థానికంగానే భద్రపరచాలి. రక్షణ వంటి సర్కారీ యంత్రాంగాల్లో స్వదేశీ ఆపరేటింగ్ సిస్టమ్‌లను దశలవారీగా తప్పనిసరి చేయాలి. సైబర్ సెక్యూరిటీ వ్యూహాన్ని నవీకరించి, విద్యుత్ గ్రిడ్ వంటి మౌలిక సదుపాయాలను క్వాంటమ్-రెసిస్టెంట్ ఎన్‌క్రిప్షన్‌కు తరలించాలి. తద్వారా శత్రుదేశాల సైబర్ యుద్ధాల నుంచి దేశాన్ని సురక్షితంగా కాపాడుకోవచ్చు. పౌరుల వ్యక్తిగత గోప్యత, ప్రజాస్వామ్య పారదర్శకతల మధ్య సమతుల్యత సాధిస్తూ హార్డ్‌వేర్, సెమీకండక్టర్లు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో తీసుకునే నిర్ణయాలే... భారత్ సంపూర్ణ డిజిటల్ సార్వభౌమత్వాన్ని సాధిస్తుందో లేదో నిర్ణయిస్తాయి.

సొంతింటి కలకు చెల్లింపుల అడ్డంకి!.. ఇందిరమ్మ టవర్ అందని ద్రాక్షేనా?

హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే పేద, అల్పాదాయ కుటుంబాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంలో చెల్లింపుల అంశం కీలకంగా మారింది. తొలి వాయిదాగా రూ.లక్ష చెల్లించేందుకు విధించిన గడువు ముగియడంతో తాత్కాలిక కేటాయింపు పత్రాలు పొందిన లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. అక్టోబర్ 9లోగా చెల్లింపులు చేయని వారి ప్రొవిజనల్ అలాట్‌మెంట్ రద్దయ్యే అవకాశం ఉందని తెలంగాణ హౌసింగ్ బోర్డు స్పష్టం చేసినట్లు సమాచారం. గడువు పొడిగింపు ఉండదన్న సంకేతాలతో లబ్ధిదారులు చెల్లింపుల కోసం ప్రయత్నిస్తున్నారు.ఒకవైపు నిర్ణీత గడువులోగా తొలి వాయిదా చెల్లించాల్సి ఉండగా, మరోవైపు బ్యాంకు రుణం పొందేందుకు అవసరమైన పత్రాల విషయంలోనూ కొందరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేయని వారికి రుణాల మంజూరులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో ఇల్లు దక్కినా, మిగిలిన మొత్తాన్ని ఎలా సమకూర్చుకోవాలన్న ఆందోళన కొందరు లబ్ధిదారుల్లో వ్యక్తమవుతోంది.గతంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లలో కొన్ని ఇప్పటికీ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదన్న విమర్శల నేపథ్యంలో, ఇందిరమ్మ టవర్స్ పథకం అమలు తీరుపై ఆసక్తి నెలకొంది.

రూ.లక్ష చొప్పున రూ.55.01 కోట్ల వసూళ్లు

తాత్కాలిక కేటాయింపు పత్రాలు పొందిన 5,501 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు తొలి వాయిదాగా రూ.లక్ష చొప్పున చెల్లించాల్సి ఉంది. ఈ లెక్కన మొత్తం రూ.55.01 కోట్లు వసూలు కావాలి. వీరిలో 3,271 మంది ఇప్పటికే చెల్లింపులు చేయడంతో రూ.32.71 కోట్లు సమకూరాయి. మరో 2,230 మంది చెల్లించాల్సిన మొత్తం రూ.22.30 కోట్లు. అంటే మొత్తం లబ్ధిదారుల్లో 59.46 శాతం మంది మాత్రమే తొలి వాయిదా చెల్లించగా, 40.54 శాతం మంది చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి.

రూ.11 లక్షల ఫ్లాట్.. రూ.5 లక్షల సబ్సిడీ

ఈ పథకంలో ఒక్కో ఫ్లాట్ విస్తీర్ణం సుమారు 528 చదరపు అడుగులు కాగా, కార్పెట్ ఏరియా 480 చదరపు అడుగులుగా ఉంటుంది. ఒక్కో ఫ్లాట్ నిర్మాణ వ్యయాన్ని సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు. ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షలను సబ్సిడీగా భరిస్తుండగా, మిగిలిన రూ.6 లక్షలను లబ్ధిదారులు విడతల వారీగా చెల్లించాలి. భూమి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. ఫ్లాట్‌తో పాటు భూమిలో అవిభాజ్య వాటాను కూడా లబ్ధిదారులకు కల్పించనున్నారు.

చెల్లించకుంటే వెయిటింగ్ లిస్టులోని వారికి అవకాశం

నిర్ణీత గడువులోగా తొలి వాయిదా చెల్లించని వారి తాత్కాలిక కేటాయింపులు రద్దయితే, సంబంధిత ఫ్లాట్లను వెయిటింగ్ లిస్టులో ఉన్న అర్హులకు కేటాయించే అవకాశం ఉంది. ప్రస్తుతం సుమారు 35 వేల మంది అర్హులైన దరఖాస్తుదారులు తదుపరి అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. అయితే, వారందరికీ ఫ్లాట్లు కేటాయిస్తారని భావించరాదు. రద్దయ్యే కేటాయింపుల సంఖ్య, అందుబాటులో ఉన్న ఫ్లాట్లు, అర్హతలు, నిబంధనల ఆధారంగానే తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది.

ఏడాదిలో నిర్మాణం పూర్తి చేస్తామని హామీ

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందజేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. మరోవైపు, హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ కూడా



లబ్ధిదారులు అక్టోబర్ 9 గడువును దృష్టిలో ఉంచుకుని చెల్లింపులు పూర్తి చేయాలని కోరినట్లు సమాచారం. గడువు పొడిగింపు ఉండదన్న సంకేతాల నేపథ్యంలో తొలి విడతలో ఎంపికైన వారు చెల్లింపులు చేయడం కీలకంగా మారింది.

అర్హతల పరిశీలన తప్పనిసరి

లాటరీలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు ఖరారైనట్లు కాదని హౌసింగ్ బోర్డు ప్రక్రియ స్పష్టం చేస్తోంది. లాటరీ అనంతరం అధికారులు లబ్ధిదారుల నివాస అర్హత, ఆదాయ పరిమితి, కుటుంబానికి ఇప్పటికే ఇల్లు లేదా స్థలం ఉందా లేదా, ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు సమర్పించారా అనే అంశాలను పరిశీలించారు. సంబంధిత పత్రాలను తనిఖీ చేసిన తర్వాత అర్హులైన వారికే తాత్కాలిక కేటాయింపు పత్రాలు జారీ చేశారు.సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గంలో నివసించకపోవడం, ఆదాయ పరిమితిని మించడం, కుటుంబానికి ఇప్పటికే ఇల్లు లేదా స్థలం ఉండటం, ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించడం, వివరాల్లో తప్పులు ఉండటం లేదా అవసరమైన పత్రాలు సమర్పించకపోవడం వంటి కారణాలతో కొన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు నివేదికలు వెల్లడించాయి.

35 వేల మంది అర్హుల ఎదురుచూపులు

ప్రస్తుతం సుమారు 35 వేల మంది అర్హులైన దరఖాస్తుదారులు తదుపరి లాటరీలో అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. తొలి విడతలో కేటాయింపు పొందిన వారిలో కొందరు గడువులోగా చెల్లింపులు చేయకపోతే, నిబంధనల ప్రకారం ఆ ఫ్లాట్లను ఇతర అర్హులకు కేటాయించే అవకాశం ఉంటుంది. అయితే, అందుబాటులోకి వచ్చే ఫ్లాట్ల సంఖ్యను బట్టి మాత్రమే తదుపరి కేటాయింపులు జరగనున్నాయి.

16 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు

కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తొలి దశలో 7,680 ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి, అర్హతల పరిశీలన అనంతరం 5,501 కుటుంబాలకు తాత్కాలిక కేటాయింపు పత్రాలు జారీ చేశారు. వీరిలో ఇప్పటివరకు 3,271 మంది మాత్రమే తొలి వాయిదా రూ.లక్ష చెల్లించారు. ఇది మొత్తం కేటాయింపు పత్రాలు పొందిన వారిలో 59.46 శాతం.నియోజకవర్గాల వారీగా చెల్లింపుల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. కూకట్‌పల్లిలో అత్యధికంగా 81.05 శాతం మంది చెల్లింపులు చేయగా, ఖైరతాబాద్‌లో అత్యల్పంగా 17.16 శాతం నమోదైంది.

అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్



అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకోవడంతో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేలా బలమైన నేతలను బరిలోకి దించేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, సీనియర్ నాయకులతో అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థుల ఎంపికను వీలైనంత త్వరగా పూర్తి చేసి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని జగన్ భావిస్తున్నారు.స్థానిక సమరంలో అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించి సైకలాజికల్ అడ్వాంటేజ్ దక్కించుకోవాలనే వ్యూహంతో వైఎస్సార్‌సీపీ ఉంది. ఇందులో భాగంగానే ఇప్పటికే నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును వైఎస్ జగన్ అధికారికంగా ఖరారు చేశారు. రిజర్వేషన్ల సమీకరణాలను బేస్ చేసుకుని రేపు జరగబోయే రీజనల్ కోఆర్డినేటర్ల సమావేశంలో మిగిలిన ప్రధాన నగరాల మేయర్ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కీ-కార్పొరేషన్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరగనుంది. విజయవాడ, గుంటూరు, వైజాగ్, కాకినాడ, ఒంగోలు, కడప, అనంతపురం నగరాల మేయర్ అభ్యర్థులను రేపటి సమావేశం ముగిసిన అనంతరం వైఎస్ జగన్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో బలమైన ప్రచారం సాగుతోంది. ఇప్పటికే గుంటూరు మేయర్ స్థానానికి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె పేరు కూడా పరిశీలనలోకి వచ్చినట్లు లీకులు వస్తుండటంతో, రేపటి అధికారిక లిస్టుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు, అక్రమ కేసులను ధీటుగా ఎదుర్కొంటూ క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేయాలని రీజనల్ కోఆర్డినేటర్లకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. పోలింగ్ బూత్ ల వారీగా నిఘా ఉంచడం, అభ్యర్థుల ఆర్థిక, సామాజిక బలాలను అంచనా వేయడం వంటి అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి తదితర ప్రాంతీయ సమన్వయకర్తలతో జగన్ వన్-టు-వన్ సమీక్షించనున్నారు. రేపటి ప్రకటనతో ఏపీ మున్సిపల్ ఎన్నికల రాజకీయం మరింత ఊపందుకోనుంది. రాజకీయాల్లో సామాజిక వర్గాల సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కేవలం కుల సమీకరణాలను ఆధారంగా చేసుకుని ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాదు. ప్రజల్లో పలుకుబడి, స్థానిక సమస్యలపై అవగాహన, నాయకుడి బలం, పార్టీ శ్రేణులతో సంబంధాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా పరిగణనలోకి తీసుకోవాలనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో పార్టీ వ్యూహాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన పరిణామాలు ఈ చర్చకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. గతంలో బలమైన స్థానిక నాయకుడిగా గుర్తింపు పొందిన ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కనపెట్టి, మురుగుడు లావణ్యకు అవకాశం కల్పించడం ద్వారా బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ భావించింది. అయితే ఎన్నికల్లో ఆమె విజయం సాధించలేకపోయారు. ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంపై కూడా మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక సమీకరణాలతో పాటు అభ్యర్థి స్థానిక బలం, ప్రజలతో అనుబంధాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం గుర్తుచేస్తోంది.విజయవాడ నగర రాజకీయాల్లోనూ ఇలాంటి చర్చ కనిపిస్తోంది. నగర మేయర్ పదవి విషయంలో బీసీ మహిళకు అవకాశం కల్పించాలనే నిర్ణయాన్ని వైసీపీ తీసుకుంది. ఈ క్రమంలో రాయన భాగ్యలక్ష్మి మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆమె నాయకత్వం, నగర రాజకీయాల్లో పార్టీకి వచ్చిన ప్రయోజనాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కీలకమైన స్థానాల్లో సామాజిక ప్రాతినిధ్యాన్ని పెంచడం ఎంత ముఖ్యమో, ఆ పదవుల్లో ఉన్నవారు ప్రజల్లో గుర్తింపు సంపాదించడం, పార్టీకి రాజకీయంగా ఉపయోగపడటం కూడా అంతే ముఖ్యమనే వాదన వినిపిస్తోంది.గత ఎన్నికల్లో విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో కూడా వైసీపీ ప్రయోగం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల్లో విజయంగా మారకపోవడంతో అభ్యర్థుల ఎంపిక విధానంపై సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం తప్పు కాదు. అయితే అభ్యర్థి సామర్థ్యం, స్థానికంగా ఉన్న బలం, ఎన్నికల నిర్వహణలో అనుభవం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.ప్రస్తుతం వైసీపీ ముందున్న మరో ప్రధాన సమస్య పార్టీలోని అంతర్గత విభేదాలు. కొన్ని నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, సీనియర్ నాయకుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయనే చర్చ ఉంది. వీటిని పరిష్కరించకుండా వదిలేస్తే పార్టీ కేడర్‌పై ప్రభావం పడే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలకు ముందే నాయకుల మధ్య సమన్వయం పెంచడం, నియోజకవర్గాల వారీగా పార్టీ బలాబలాలను అంచనా వేయడం అవసరం.సామాజిక సమీకరణాలు రాజకీయాల్లో ముఖ్యమైనవే అయినప్పటికీ అవే విజయానికి హామీ ఇవ్వవు. బలమైన నాయకత్వం, ప్రజలతో నిరంతర సంబంధాలు, సమర్థమైన అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సమస్యల పరిష్కారం కూడా కీలకం. ఈ అంశాలపై వైసీపీ నాయకత్వం దృష్టి పెట్టకపోతే భవిష్యత్తు ఎన్నికల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. పార్టీ పునరుద్ధరణకు వ్యూహాత్మక మార్పులు ఎంతవరకు ఉపయోగపడతాయన్నది జగన్ తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి..

మెదక్, మెదక్ జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.17,300 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు..

సంగారెడ్డి,తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తీవ్రమైన వలసల సంక్షోభంతో అల్లాడుతోంది. వర్షాలు లేకపోవడం, కరెంటు కోతలతో పంటలు ఎండిపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు కరువవడంతో వేలాది మంది గిరిజన కుటుంబాలు పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నాయి. పిల్లా జెల్లలతో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై సాగే ఈ వలసలు "బండి వెనక బండి కట్టి" అనే చైతన్య గీతికను గుర్తుకు తెస్తున్నాయి. తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ వలసల విపత్తుకు కళ్లెం వేయలేకపోవడం ప్రభుత్వాల వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 167 రెవెన్యూ గ్రామాలు, 218 తండాలు ఉన్నాయి. సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవడంతో, ప్రతి ఏటా చెరుకు కోత సీజన్ వచ్చిందంటే చాలు, తండాలు ఖాళీ అవ్వాల్సిందే. వృద్ధులు, చదువుకుంటున్న పిల్లలు తప్ప మరెవరూ కనిపించరు. కొందరు తమ పిల్లలను బడి మాన్పించి మరీ తమతో పాటు వలసకు తీసుకువెళ్తున్నారు. చక్కెర కర్మాగారాలు తెరుచుకునే సమయంలో, దళారుల ద్వారా ముందే అడ్వాన్సులు తీసుకుని కుటుంబాలతో సహా వలస వెళ్తుంటారు. నారాయణఖేడ్ గిరిజనులది ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయం. వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఉన్న కొద్దిపాటి భూమిలో పంటలు వేసినా కరెంటు సమస్యలు, వాతావరణ పరిస్థితులు తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. దీనితో చేతినిండా పనిలేక, అప్పుల పాలై, బతుకు దెరువు కోసం వలసలు అనివార్యమవుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు."మాకు ఏమీ లేవు. నీళ్లు బారట్లేదు. పొలాలు ఎండిపోతున్నాయి. 70 సంవత్సరాల వయసులో కూడా నేను చెరుకు కొట్టడానికి వెళ్తున్నాను. ఇక్కడ ఫ్యాక్టరీ లేదు, ఏదీ లేదు. మాకు తినడానికి కూడా లేవు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్యలు వానాకాలంలోనూ, ఎండాకాలంలోనూ తమను వేధిస్తున్నాయని, అందుకే పిల్లలతో సహా చెరుకు కోతకు వెళ్తున్నామని మరొక గిరిజనుడు పేర్కొన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలకు సైతం ఈ వలసలు సాగుతున్నాయి. వలస వెళ్లిన చోట కొన్నిసార్లు ప్రమాదాల బారిన పడుతున్నామని, అప్పుడు తమ కుటుంబాలు దిక్కు లేకుండా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వలస బాట పట్టిన వారంతా వచ్చే ఏడాది మార్చి నాటికి సొంతూళ్లకు చేరుకుంటారు. ప్రజల ఆశ ఒక్కటే. "ఈ వలసల నివారణ కోసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. మా ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు చొరవ తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి తక్షణమే నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. మాకు స్థానికంగా జీవనోపాధి కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటాం" అని తండావాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి సరైన మద్దతు లేకపోవడం నారాయణఖేడ్ గిరిజనుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చుతోంది. ఈ సంక్షోభంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గీత దాటే వారికి ఫైనల్ డెడ్ లైన్

అనంతపురం. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వానికి కొందరు ఎమ్మెల్యేల వ్యవహారశైలి పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప

హైస్పీడ్ రైల్ కారిడార్ల చిచ్చు!

హైదరాబాద్ , హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల వ్యవహారం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ రగడకు కారణమవుతోంది. ఒకవైపు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి, భూసేకరణకు హడావుడి చేస్తుంటే.. మరోవైపు అలైన్‌మెంట్ ఇంకా ఖరారే కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు కేవలం సాంకేతిక లోపాలా లేక రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న వ్యూహాలా అనే అనుమానాలకు తావిస్తున్నాయి.తెలంగాణ మీదుగా ముంబై, బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు కోసం గతంలో రైల్వే అధికారులతో అనేక దఫాలు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రైల్వే అధికారులు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహదూర్‌గూడలో రైల్ హబ్ కోసం 400 ఎకరాలు కేటాయించడాన్ని ప్రాథమికంగా ఖరారు చేసుకున్నారు. రాష్ట్ర కేబినెట్ సైతం దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.అంతర్గతంగా మార్గాలను నిర్ణయించుకున్న అధికారులు, హలియా వంటి పలు ప్రాంతాల్లో ఎరుపు, తెలుపు రంగులతో మార్కింగ్‌లు కూడా చేశారు. తెలంగాణ వరిధిలో ముంబై-వుణే కారిడార్ 93 కిలో మీటర్లు, హైదరాబాద్-బెంగళూరు 205 కిలోమీటర్లు, హైదరాబాద్-చెన్నై 180 కిలోమీటర్ల చొప్పున మార్గాలను ప్రతిపాదించారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పక్కనే వెళ్లేలా సవరణలు కూడా చేశారు. ఇదంతా సజావుగా సాగుతుందనుకున్న తరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటన ఈ ప్రణాళికలన్నింటినీ ఒక్కసారిగా గందరగోళంలోకి నెట్టింది.కారిడార్ల అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదని, భూసేకరణ చేయడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర మంత్రి స్పష్టం చేయడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భూముల గుర్తింపు కోసం అధికారులను రంగంలోకి దించడం, దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తలెత్తడం రాజకీయంగా అధికార పార్టీకి ఇరుకును తెస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కింగ్‌లు వచ్చిన తర్వాత, అసలు అలైన్‌మెంట్ ఖరారే కాలేదనడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపాన్ని లేదా రాజకీయ లబ్ధి కోసమే ఉద్దేశపూర్వకంగా చేస్తున్న జాప్యాన్ని ఎత్తిచూపుతోంది.ఒకవైపు అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో తాము వేగంగా అడుగులు వేస్తుంటే, కేంద్రం మాత్రం నిబంధనల పేరుతో బ్రేకులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ముందుకు వెళ్తే సహించేది లేదనే సంకేతాలను కేంద్రం పంపుతోంది. మొత్తానికి, హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్‌మెంట్ తకరారు కేవలం సాంకేతిక సమస్య కాస్తా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజకీయ రగడగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇవ్వాలి..

జయశంకర్ భూపాలపల్లి, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు గ్రామంలో జాతీయ రహదారిపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రైతులకు నిరంతర విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ధర్నాలో గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం కనీసం ఐదు నుంచి ఆరు గంటల పాటు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన సమయంలో విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని, పొలాల్లో భూమి బీటలు వారుతోందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీ శ్రేణులు పాల్గొని రైతులకు మద్దతుగా నినాదాలు చేశారు.

సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి

జగిత్యాల,నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. గాఅ/గా కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, ఖఆూ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. వచ్చె నెల 4 వ తేదీన ప్రారంభంకానున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు...విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన , రాజి పడదగిన కేసులలో లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు కృషి చేసిన

ఇరాన్ డ్రోన్ల కంచె..!హోర్ముజ్ పై టెహ్రాన్ పహారా

టెహ్రాన్ ,హోర్ముజ్ జలసంధి.. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన జలమార్గం. ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో యుద్ధానికి ముందు దాదాపు ఐదో వంతు ఈ మార్గం గుండానే సాగేది. అలాంటి వ్యూహాత్మక జలసంధిపై ఇప్పుడు ఆధిపత్య పోరు ముదురుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో యుద్ధం మొదలైన తర్వాత ఈ మార్గంలో నౌకాయానం తీవ్రంగా దెబ్బతింది. మరోవైపు.. హోర్ముజ్ మీదుగా కాకుండా ఒమన్ తీరానికి సమీపంలోని దక్షిణ మార్గం గుండా గల్ఫ్ దేశాల చమురు ఎగుమతులు కొనసాగించేందుకు అమెరికా సైనిక సహకారంతో ఓ ప్రత్యేక రవాణా వ్యవస్థ పనిచేస్తున్నట్లు కథనాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఈ వ్యవస్థనే లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించడం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో ఆందోళన పెంచుతోంది.

అమెరికా దిగ్బంధనం

ఇరాన్ దక్షిణ ప్రాంతంలోని నౌకాశ్రయాలపై అమెరికా నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతోంది. అంక్షలు మరింత కఠినమవుతున్న నేపథ్యంలో.. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంపై తమ డిమాండ్లకు అమెరికా అంగీకరించేలా సైనిక, దౌత్యపర ఒత్తిడి పెంచుతామని టెహ్రాన్ సంకేతాలిస్తోంది. ఇరాన్ భద్రతా వ్యవహారాల ప్రముఖుడు మొహ్సెన్ రెజాయీ ఆదివారం రాత్రి చేసిన వ్యాఖ్యలు ఈ ఉద్రిక్తతలను మరో స్థాయికి తీసుకెళ్లాయి. అమెరికా సెంట్రల్ కమాండ్.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సైనిక సహకారంతో చిన్న నౌకల ద్వారా చమురును పెద్ద ట్యాంకర్లకు తరలిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ రవాణాలో పాల్గొంటున్న ఐదు లేదా ఆరు నౌకలపై ప్రతి రాత్రి దాడులు చేస్తున్నామని, ఈ చర్యలు కొన్ని వారాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.'మీరు అక్రమంగా చమురును తరలిస్తున్నారు. కానీ హోర్ముజ్ ఇరాన్ నియంత్రణలో ఉంది. దాన్ని ఎలా నిర్వహించాలో మాకు తెలుసు' అన్న ధోరణిలో రెజాయీ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి వారాల్లో గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు ఎగుమతులు యుద్ధానికి ముందు స్థాయిలకు చేరుతున్నాయని చెప్పిన నేపథ్యంలో.. ఈ వ్యాఖ్యలు అమెరికాకు సవాలుగా కనిపిస్తున్నాయి.

చిన్న నౌకలతో పెద్ద ట్యాంకర్లకు చమురు

హోర్ముజ్ జలసంధి గుండా భారీ నౌకలను నేరుగా పంపడం ప్రమాదకరంగా మారడంతో.. గల్ఫ్ దేశాలు ప్రత్యామ్నాయ రవాణా మార్గంపై ఆధారపడుతున్నాయి. ఈ వ్యవస్థలో భారీ క్రూడ్ క్యారియర్లు (వీఎల్‌సీసీలు), చిన్న నౌకలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అరబ్ దేశాల నౌకాశ్రయాల వద్ద చమురును లోడ్ చేసుకున్న చిన్న నౌకలు.. ఒమన్ తీరానికి సమీపంలోని దక్షిణ మార్గాల ద్వారా జలసంధిని దాటుతాయి. ఒమన్ గల్ఫ్‌లో మరోసారి నౌకల మధ్య చమురు బదిలీ చేసి, పెద్ద ట్యాంకర్లకు సరఫరా చేస్తాయి. అనంతరం కొన్ని నౌకలు మళ్లీ చమురు లోడింగ్ కోసం వెనక్కి వస్తుంటాయి. ఈ ప్రక్రియలో అమెరికా సైనిక సహకారం ఉన్నట్లు సమాచారం.ఇరాన్ దాడుల ముప్పును తగ్గించుకునేందుకు కొన్ని నౌకలు రాత్రివేళల్లో ప్రయాణిస్తున్నాయి. తమ స్థానాన్ని గుర్తించేందుకు ఉపయోగించే ట్రాన్స్‌పాండర్లను కూడా నిలిపివేస్తున్నట్లు సముద్ర రవాణా విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అయినప్పటికీ దాడులు ఆగడం లేదు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్య ఒమన్‌లోని సోహార్ నౌకాశ్రయం సమీపంలో లంగరు వేసిన ఓ నౌకతో పాటు, బయటకు ప్రయాణిస్తున్న రెండు ట్యాంకర్లపై దాడులు జరిగినట్లు సమాచారం. గత వారంలోనూ ఇతర నౌకలపై ప్రక్షేపకాల దాడులు జరిగాయి.దీంతో దాడులు హోర్ముజ్ జలసంధికే పరిమితం కాకుండా.. చమురు రవాణాకు ప్రత్యామ్నాయంగా మారిన దక్షిణ మార్గాన్నీ తాకుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మందుపాతరల ముప్పు!

హోర్ముజ్ గుండా ప్రయాణించే నౌకలకు సముద్రపు మందుపాతరల ప్రమాదం ఉందన్న ప్రచారాన్ని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) మరింతగా ముందుకు తెస్తోంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి జలసంధిలో మందుపాతరలు అమర్చి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్ పర్షియన్ గల్ఫ్ స్ట్రెయిట్ అథారిటీతో సమన్వయం లేకుండా ప్రయాణించే నౌకలకు తీవ్ర ముప్పు ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరిస్తోంది.వారాంతంలో మందుపాతరల దాడుల్లో మూడు ట్యాంకర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆ సంస్థ పేర్కొంది. ఓ నౌక మంటల్లో చిక్కుకున్న దృశ్యాలను కూడా విడుదల చేసింది. అయితే, ఆ వీడియోలో మందుపాతర పేలుడు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు కనిపించడం లేదని కథనం పేర్కొంది. ఈ ఆరోపణలపై స్వతంత్ర ధ్రువీకరణ లేకపోవడంతో.. నౌకలపై జరిగిన ప్రతి దాడికి మందుపాతరలే కారణమని నిర్ధారించలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఈ హెచ్చరికలు సముద్ర రవాణా సంస్థల్లో భయాందోళనలు పెంచుతున్నాయి.

'ఒత్తిడి పెంచితే ప్రపంచంపైనా ప్రభావం'



అమెరికా దిగ్బంధనం కొనసాగినంతకాలం సముద్ర రవాణాకు ఆటంకాలు కలిగిస్తామని ఇరాన్ సంకేతాలిస్తోంది. అదే సమయంలో.. అరబ్ దేశాల చమురు ఎగుమతులు కొనసాగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు పెంచుతోంది. విండ్‌వార్డ్ సముద్ర రవాణా విశ్లేషణ సంస్థ అంచనా ప్రకారం.. అక్టోబర్ నెలలో ఇప్పటివరకు కనీసం 15 నౌకలు దాడులకు గురైనట్లు భావిస్తున్నారు. లండన్‌కు చెందిన విండ్‌వార్డ్ సీనియర్ మారిటైమ్ ఇంటెలిజెన్స్ విశ్లేషకురాలు మిషెల్ వైస్ బాక్‌మన్ అభిప్రాయం ప్రకారం.. ఒమన్ తీరానికి సమీపంలోని దక్షిణ మార్గం గల్ఫ్ దేశాల చమురు ఎగుమతులకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారింది. అంతర్జాతీయ సముద్ర చట్టం ప్రకారం నౌకలకు కొన్ని జలమార్గాల్లో రవాణా హక్కులు ఉంటాయని, ఈ మార్గంలో ఒమన్ సహకారంతో పాటు అమెరికా సైనిక మద్దతు కూడా ఉందని ఆమె వివరించారు. ఈ ప్రత్యామ్నాయ మార్గం ఎంత సమర్థంగా పనిచేస్తే.. హోర్ముజ్‌పై ఇరాన్‌కు ఉన్న ఒత్తిడి సాధనం అంత బలహీనపడుతుందని బాక్‌మన్ విశ్లేషించారు. అందుకే ఈ మార్గాన్ని ఉపయోగించే నౌకలపై దాడులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

రోజుకు 138 నౌకల నుంచి 31కి..

యుద్ధం ప్రభావం హోర్ముజ్ నౌకాయానంపై ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలే చెబుతున్నాయి. విండ్‌వార్డ్ సమాచారం ప్రకారం.. యుద్ధానికి ముందు రోజుకు సగటున 138 నౌకలు ఈ జలసంధిని దాటేవి. సెప్టెంబర్ చివరి వారంలో ఈ సంఖ్య రోజుకు 31కి పడిపోయింది. 2026 మూడో త్రైమాసికంలో ఇరాన్ దాడులకు గురైనట్లు గుర్తించిన 45 నౌకల్లో 87 శాతం ట్యాంకర్లే. వీటిలో దాదాపు 47 శాతం గల్ఫ్ అరబ్ దేశాల ఇంధన సంస్థలకు చెందిన జాతీయ నౌకాదళాల పరిధిలో ఉన్నట్లు విండ్‌వార్డ్ పేర్కొంది. దాడుల్లో 93 శాతం హోర్ముజ్ జలసంధి ప్రాంతంలోనే జరిగినట్లు అంచనా వేసింది. ట్రాన్స్‌పాండర్లు నిలిపివేసి దక్షిణ మార్గంలో ప్రయాణిస్తున్న నౌకలే ఎక్కువగా లక్ష్యంగా మారుతున్నాయని తెలిపింది.

రవాణా ఖర్చులు భగ్గు !

నౌకలపై దాడులు, ప్రయాణంలో ప్రమాదాలు, బీమా వ్యయాలు.. చమురు రవాణాను భారంగా మారుస్తున్నాయి. గల్ఫ్ క్రూడ్ చమురు ధరలో గతంలో కేవలం ఒకటి నుంచి మూడు శాతం వరకే ఉన్న సరుకు రవాణా ఖర్చు.. ఇప్పుడు 25 నుంచి 30 శాతానికి పెరిగినట్లు విండ్‌వార్డ్ అంచనా వేసింది. పరిస్థితులకు అనుగుణంగా కొన్ని జాతీయ చమురు సంస్థలు అధికారిక విక్రయ ధరల కంటే బ్యారెల్‌కు 35 డాలర్ల వరకు తగ్గింపులు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ ఖర్చులు పెరగడానికి ప్రధాన కారణం.. ప్రమాదకర మార్గంలో ప్రయాణించేందుకు సిద్ధపడే భారీ చమురు ట్యాంకర్ల కొరత. భారీ క్రూడ్ క్యారియర్లలో 15 నుంచి 20 శాతం వరకు ఈ సంక్లిష్టమైన షటిల్ రవాణా వ్యవస్థలోనే చిక్కుకుపోతున్నాయని అంచనా. దాడుల తీవ్రత పెరగడం, లోడింగ్ నౌకాశ్రయాలు, లంగరు ప్రాంతాల్లో భద్రతాపరమైన ముప్పులు పెరగడం వల్ల రవాణా సామర్థ్యం మరింత దెబ్బతింటోంది.దీని ప్రభావం చమురు ట్యాంకర్లకే పరిమితం కావడం లేదు. ఇతర రకాల నౌకల రవాణా ఖర్చులు, సరుకు విలువలపైనా వరుస ప్రభావాలు పడుతున్నాయని బాక్‌మన్ హెచ్చరించారు.

డిజిటల్ వ్యవస్థలపైనా గురి!

చమురు రవాణా నౌకలతో పాటు.. అమెరికా సంబంధాలున్న డిజిటల్ మౌలిక సదుపాయాలపైనా ఇరాన్ భద్రతా వర్గాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. యూఏఈలోని డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) సదుపాయాలు, హోర్ముజ్ పరిసరాల్లోని కేబుల్ వ్యవస్థలు లక్ష్యంగా మారవచ్చని రెజాయీ హెచ్చరించినట్లు కథనం పేర్కొంది. సౌదీ అరేబియాపై ప్రత్యక్ష దాడి చేస్తామని ఆయన స్పష్టమైన హెచ్చరిక చేయలేదు. మరోవైపు, ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న యెమెన్ హూతీ తిరుగుబాటు దళాలు రియాద్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు సమాచారం. గత సెప్టెంబర్ ప్రారంభంలోనూ అమెరికా నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా కువైట్, బహ్రెయిన్ నౌకాశ్రయాలు, లంగరు ప్రాంతాల్లోని ట్యాంకర్లను ఐఆర్‌జీసీ హెచ్చరించింది. అమెరికా సైన్యానికి ఆతిథ్యం ఇస్తున్నందున ఆ దేశాలు కూడా

జగనన్న కాలనీల లబ్ధిదారులకు బిగ్ అలర్ట్..

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లోని జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు సంబంధించి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అతిముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నారో లేదో ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకోవడం ఇష్టం లేని లబ్ధిదారులకు ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతాలలో స్థలాలు కేటాయించే అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఈ విషయంలో లబ్ధిదారుల స్పష్టమైన అభిప్రాయాన్ని సేకరించడానికి వారికి త్వరలోనే అధికారిక నోటీసులు పంపనున్నట్లు వెల్లడించారు.ఈ సమస్యను సమగ్రంగా పరిష్కరించేందుకు గృహనిర్మాణ మంత్రి పార్థసారథి, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్‌లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. గతంలో కేటాయించిన కాలనీల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల చాలామంది అక్కడ ఇళ్లు కట్టడానికి వెనుకాడుతున్నారని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, లబ్ధిదారులు వద్దనుకున్న ప్లాట్ల రిజిస్ట్రేషన్లను తక్షణమే రద్దు చేసి, వాటిని అర్హులైన ఇతర పేదలకు పునఃకేటాయించాలని స్పష్టం చేశారు.మ్యాప్‌లు చూడండిఇటీవల నిర్వహించిన 'ఆవాస్' సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అవసరమని తేలడంతో, వారి కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. అదే సమయంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల సేకరణ పేరుతో జరిగిన భారీ అక్రమాలు, అక్రమ లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించడంతో ఏపీ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగుతోంది.

కూటమికి బీసీ నినాదం

కాకినాడ, ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కార్డు కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా అత్యంత కీలకం కానుంది. జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులను తమ వైపు తిప్పుకునేందుకు కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తొలి నుంచి టీడీపీకి బీసీలు అండగా నిలుస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లోనూ బీసీలు కూటమి అభ్యర్థుల విజయానికి అండగా నిలిచారు. అయితే బీసీ పురుషులు యాభై ఏళ్లు నిండిన వారికి పింఛన్లు, మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న కూటమి నేతల హామీలు నెరవేరలేదు. దీంతో కొంత వెనకబడిన వర్గాల్లో అసంతృప్తి ఉంది. అయితే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అది పెద్దగా పనిచేయదని, స్థానిక సంస్థలలో డబుల్ ఇంజిన్ సర్కార్ ను మాత్రమే చూస్తారని కూటమి నేతలు అంచనా వేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల ను రాజకీయంగా కల్పించేందుకు సిద్ధమయింది.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తమ మేనిఫెస్టో హామీకి కట్టుబడి ఉన్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. న్యాయపరమైన చిక్కులు ఎదురైనప్పటికీ, బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం, ప్రాతినిధ్యం కల్పించడమే తమ ధ్యేయమని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త కోటా లెక్కల ద్వారా స్థానిక సంస్థల్లో సుమారు 4,000 పైగా అదనపు స్థానాల్లో బీసీలకు అవకాశం లభించనుందని నివేదికలు చెబుతున్నాయి. అయితే అన్నీ బీసీ వర్గాలకు ఇస్తే మిగిలిన సామాజికవర్గాల్లో వ్యతిరేకత వస్తుందేమోనన్న అభిప్రాయం కూడా ఉంది. ఇన్నాళ్లు తాము పార్టీ కోసం పనిచేసింది పదవులు వస్తాయని, అలాంటిది రిజర్వేషన్ల పేరుతో తమను దూరం పెడితే ఎలా? అన్న ప్రశ్న కూడా వారి నుంచి వినపడుతుంది. గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ గత ఎన్నికల్లో తక్కువ స్థానాలకే పరిమితమయిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. మరోవైపు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు బీసీ సంఘాలు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతు న్నాయి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తికి తగ్గట్లుగా న్యాయమైన వాటా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాయి. కోర్టుల పరిధిలో రిజర్వేషన్ల అంశంపై జరిగిన పరిణామా లు ఓటర్లలో ఎలాంటి ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది.బీసీలను తమ సాంప్రదాయ ఓటు బ్యాంక్‌గా భావించే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి.. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆమోదంతో బీసీల నమ్మకాన్ని గెలుచుకో వాలని చూస్తోంది. ఈ 'బీసీ కార్డు' మరియు రిజర్వేషన్ల అమలు తీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయావకాశాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే బీసీ కార్డును ఉపయోగించి ఇప్పటికే జనంలోకి వెళ్లేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అది ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక శాతం ఓటర్లు బీసీలు ఉండటంతోవారిని ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీలు తమ దైన శైలిలో ప్రయత్నిస్తున్నాయి. మరి చివరకు ఎవరిని బీసీలు కరుణిస్తారన్నది చూడాలి.

రచ్చకెక్కిన 'టీవీఎస్' ఇంటిపోరు.. ఆస్తిపంపకాలపై తల్లీకూతుళ్ల ప్రకటన



హైదరాబాద్,టీవీఎస్ మోటార్ కంపెనీ గౌరవ ఛైర్మన్, పారిశ్రామికవేత్త వేణు శ్రీనివాసన్ కుటుంబంలో తలెత్తిన వారసత్వ విభేదాలుమరింత ముదురుతున్నాయి. తమ కుటుంబంలో ఆస్తి పంపకాలకు సంబంధించి ఎలాంటి సెటిల్మెంట్ జరగలేదని వేణు శ్రీనివాసన్ భార్య మల్లిక , కుమార్తె లక్ష్మి వేణు సంయుక్త ప్రకటన విడుదల చేయడం చర్చనీయాంశమైంది. కుటుంబ ఆస్తులన్నీ ఒకే వ్యక్తికి చెందుతాయని, వాటిని ఏకపక్షంగా పంపిణీ చేసే స్వేచ్ఛ అతనికి ఉంటుందనే వాదనపై అంగీకారం కుదరలేదని వీరు తమ ప్రకటనలో వెల్లడించారు."కుటుంబంలో అంతర్గత చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అనుకున్నాం. కానీ, మీడియాలో వస్తోన్న కథనాల నేపథ్యంలో దీనిపై వివరణ ఇవ్వడం అవసరమని భావించాం. 2020లో టీవీఎస్ కుటుంబ విభజన ప్రక్రియ జరిగింది. అప్పుడు సంబంధిత వాటాదారులందరినీ అందులో భాగస్వాములను చేసి నిర్ణయం తీసుకున్నారు. కానీ, వేణు శ్రీనివాసన్ కుటుంబంలో ఆర్థిక ప్రయోజనాలు, ఆస్తుల విభజనకు సంబంధించి పరస్పర అంగీకారంతో కూడిన ఎటువంటి ప్రక్రియ జరగలేదు. కుటుంబ ఆస్తులపై ఒకే వ్యక్తికి అధికారం అప్పగించి, వాటిని విభజించే స్వేచ్ఛను ఏకపక్షంగా కల్పించడం అనే దానిపై అంగీకారం కుదరలేదు" అని మల్లికా శ్రీనివాసన్, లక్ష్మి వేణు తమ ప్రకటనలో వివరించ

రాజ్ భవన్ లోకి నల్లారి వారి ప్రవేశం ఎపుడు ?



అమరావతి,నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం. చివరి సీఎం గా కూడా ఆయనకే రికార్డు ఉంది. మొత్తం రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్ లోనే అధికార పదవులు అందుకుంటూ సాగింది. సీఎం గా పనిచేసిన తరువాత ఆయన రాజకీయ దశ ఏ మాత్రం తిరగలేదు. అంతే కాదు రాజకీయంగా టర్నింగ్ పాయింట్ ఏదీ లేకుండా పోయింది. సొంత పార్టీ అంటూ జై సమైక్యాంధ్రా పేరుతో విభజన ఏపీలో కొంత హడావుడి చేసినా మళ్లీ కాంగ్రెస్ లో చేరినా ఆ తరువాత బీజేపీలోకి వచ్చినా రాజకీయ కిరణాలు మాత్రం పరచుకోవడం లేదు, కొత్త వెలుగు అయితే ఎక్కడా కనిపించడం లేదు. విశేష రాజకీయ అనుభవం ఉంది, పాలనాపరమైన దక్షత ఉంది. ఏపీలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వారిగా గుర్తింపు ఉంది. వివాదరహితుడిగా మంచి పేరు ఉంది. అన్ని ఉన్నా కూడా రాజకీయ సిరి మాత్రం ఇంకా పలకరించడం లేదని అంటున్నారు.

ఆరుగురిలో లేరు :

లేటెస్ట్ గా చూస్తే కేంద్ర ప్రభుత్వం ఆరు రాష్ట్రాలకు కొత్తగా గవర్నర్లను ప్రకటించింది. అందులో చూస్తే కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా లేరు. వారంతా బీజేపీకి చెందిన వారే కావడం విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ వారు కాదా అంటే ఆయన కాంగ్రెస్ నుంచి వలస వచ్చిన నేతగానే కాషాయం పార్టీలో గుర్తిస్తారు అని అంటున్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వారికి అసలైన బీజేపీ నేతలకే కమలం పార్టీలో అధిక ప్రాధాన్యత అని చెబుతారు. పైగా బీజేపీ రాజ్ భవన్ లలో ప్రవేశించే గవర్నర్లను కూడా చాలా జాగ్రత్తగా ఎంపిక చేస్తుంది అని గుర్తు చేస్తున్నారు. బీజేపీ ఫిలాసఫీ పూర్తిగా ఒంటబట్టించుకున్న వారికే ప్రయారిటీ అని కూడా చెబుతున్నారు.

మైనస్ అక్కడే మరి :

సరిగ్గా ఇక్కడే కిరణ్ కుమార్ రెడ్డికి మైనస్ అవుతోంది అని అంటున్నారు. ఆయన బేసికల్ గా చూస్తే కాంగ్రెస్ వాది. ఆయన తండ్రి నుంచి కాంగ్రెస్ వాదమే ఉంది. దాంతోనే ఆయనను బీజేపీలోకి చేర్చుకున్నా కూడా కీలక పదవుల దగ్గరకు వచ్చేసరికి ఈ అంతరాలు గుర్తుకు వస్తున్నాయని అంటున్నారు. ఆయనకు 2024 ఎన్నికల్లో రాజంపేట లోక్ సభ సీటు ఇచ్చారు. అది ఆయన సొంత ఇలాకా. అయినా ఆయన కూటమి ప్రభంజనంలో సైతం ఓటమి పాలు అయ్యారు. దాంతో బీజేపీ పెద్దలకు ఆయన మీద ఉన్న గట్టి నమ్మకాలు కొంత సడలిపోయాయని అంటున్నారు. బీజేపీ ఎపుడూ ఫలానా వారికి పదవి ఇస్తే ఏమిటి రాజకీయ లాభం అని లెక్కలు వేసుకుంటుంది అని చెబుతున్నారు. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా అదే చూస్తుంది అని అంటున్నారు.

టచ్ లో ఉన్నా కూడా :

ఇక కిరణ్ కుమార్ రెడ్డి మొదట్లో రాజ్య సభకు వెళ్లాలని చూశారు. అలా పెద్దల సభ నుంచి నేరుగా కేంద్ర మంత్రి పదవిని పట్టాలని అనుకున్నారు. అయితే బీజేపీలో సమీకరణలకు అది కుదరదు అనుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. తనకు ఉన్న అనుభవంతో రాజకీయాల్లో సీనియారిటీతో మాజీ సీఎం హోదాతో గవర్నర్ పదవి అయితే బెటర్ అని భావించారు. దాంతో ఆయన రాజ్ భవన్ వైపే ఆశగా చూస్తున్నారు అని అంటున్నారు. ఈ క్రమంలో ప్రత్యక్ష రాజకీయాలకు ఆయన దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇక ఢిల్లీలో బీజేపీ కేంద్ర పెద్దలకు ఆయన టచ్ లో ఉంటున్నారు అని చెబుతున్నారు. అలాగే ఏపీలో కూటమి సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలను కూడా ఆయన బాగానే నెరుపుతున్నారు. అయినా సరే అనుకున్నది మాత్రం సాధించడంతో ఆయన వెనకబడుతున్నారనీ అంటున్నారు.

వారి దయ మాత్రమే :

ఇంతకీ కిరణ్ కుమార్ రెడ్డికి రాజ్ భవన్ యోగం ఉందా అంటే అదంతా బీజేపీ పెద్దల దయ అని అంటున్నారు. కేంద్ర నాయకత్వం అయితే అన్నీ ఆచీ తూచీ ఎంపిక చేస్తోంది. దాంతో కిరణ్ కుమార్ విషయంలో వారు సానుకూల నిర్ణయం తీసుకుంటే మాత్రం ఆయన మరో విడతలో అయినా గవర్నర్ నల్లారి వారు అవుతారు. మరి ఆ రోజు ఎపుడు వస్తుందో తెలియదు, అంతవరకూ కిరణ్ కుమార్ రెడ్డి వేచి ఉండడమే అని అంటున్నారు అంతా.

హైదరాబాద్ రవాణా ముఖచిత్రంలో భారీ మార్పులు!

హైదరాబాద్ ,మెట్రో నగరాలలో ట్రాఫిక్ రద్దీ పెద్ద సమస్యగా మారింది. నగరాల సుందరీకరణ, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులు, వ్యయ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కొన్ని ప్రాజెక్టులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ లో అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టాల్సిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళికలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ పలు మార్పులు చేసింది.గతంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు రూ.1,090 కోట్ల వ్యయంతో ఏడు అండర్‌పాస్‌లు, ఏడు ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే.. నగరంలో మారుతున్న ట్రాఫిక్ అవసరాలు, స్థానిక భౌగోళిక పరిస్థితులు, వ్యయ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.కొత్త ప్రణాళికల ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్కంజా ఇంజనీరింగ్ కాలేజీ వరకు రూ.715.16 కోట్ల అంచనా వ్యయంతో సరికొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన బంజారాహిల్స్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద 2-లేన్ సింగిల్ వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్‌లు వంటి అనేక పనులను రద్దు చేశారు. ఈ మార్పుల వల్ల గతంలో కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌ను రద్దు చేశారు. అంతేకాక, ఆ ఏజెన్సీ చెల్లించిన డిపాజిట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు.మొత్తం ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విభజించి పనులను వేగవంతం చేయాలని కమిటీ భావిస్తోంది. ప్యాకేజీ-1 పరిధిని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముగ్ధ జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవర్‌గా మార్చాలని నిర్ణయించారు. గతంలో రూ.580 కోట్లుగా అంచనా వేసిన ఈ ప్రాజెక్టు వ్యయాన్ని సవరిస్తూ, రూ.365.85 కోట్లకు కుదించారు. అలాగే రోడ్డు



నంబర్-45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్ ప్రాంతాల్లోని పనుల ప్రణాళికను కూడా మార్చారు.ప్యాకేజీ-2 కింద ముగ్ధ జంక్షన్ నుంచి ముఫ్కంజా కాలేజీ వరకు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1కి అనుసంధానించే రాంపుతో కూడిన స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ.510 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.349.31 కోట్లకు సవరించారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణ పనులను ప్రస్తుతం మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.కేవలం రవాణా రంగానికే కాకుండా, నగరంలోని ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా స్టాండింగ్ కమిటీ పెద్దపీట వేసింది. ఆరాంఘర్ ? జూపార్కు మార్గంలో 6-లేన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రూ.799.74 కోట్ల సవరించిన అంచనాలను ఆమోదించారు. అలాగే ఒవైసీ హాస్పిటల్, బహదూర్‌పురా జంక్షన్ల వద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్ల కోసం రూ.161 కోట్లు కేటాయించారు. మరోవైపు, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చింతల్ చెరువుకు రూ.20 కోట్లు, రాంపల్లి చెరువు అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా జలవనరుల పరిరక్షణకు పెద్దపీట వేసినట్లైంది.

మూడేళ్లలో వేల కోట్ల రూపాయల టర్నోవర్



హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో, పరిపాలనా యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ ప్రాజెక్ట్స్ వ్యాపార దూకుడు ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. 1991లో ప్రారంభమైన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దశాబ్దాల పాటు కేవలం ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, జాతీయ రహదారుల కాంట్రాక్టులకే పరిమితమైన సంస్థ. అలాంటి సంస్థ అకస్మాత్తుగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన గగనతల నిర్మాణాలను శాసించే స్థాయికి ఎదగింది. ఇది సాధారణ వ్యాపార వృద్ధిగా ఎవరూ చూడలేకపోతున్నారు. మూడేళ్ల కిందట రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఒక చిన్నపాటి ఉనికి మాత్రమే ఉన్న కుటుంబ వ్యాపారం.. నేడు ఏకంగా వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో మెగా ప్రాజెక్టులను ఒకదాని వెంట ఒకటి ఎలా ప్రారంభిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.సరిగ్గా మూడేళ్ల వెనక్కి వెళ్లి చూస్తే.. 2022-23 నాటికి హైదరాబాద్ ప్రైమ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో రాఘవ సంస్థ పేరు కేవలం ఇతర బిల్డర్లతో చిన్నపాటి జాయింట్ వెంచర్లలో తప్ప స్వతంత్రంగా ఎక్కడా పెద్దగా వినిపించలేదు. రాయదుర్గం సమీపంలో మొదలుపెట్టిన ఐరిస్ బై రాఘవ స్కై-విల్లా ప్రాజెక్ట్ ఒక్కటే వారి ఖాతాలో ఉన్న ఏకైక హై-ఎండ్ ప్రాజెక్ట్. కానీ, గత రెండున్నర మూడేళ్ల వ్యవధిలో.. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో చక్రం తిప్పే స్థాయికి చేరిన తర్వాత ఈ రియల్ ఎస్టేట్ గ్రాఫ్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆయన కుమారుడు హర్ష రెడ్డి, సోదరుడు ప్రసాద్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న సంస్థ.. అకస్మాత్తుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, తెల్లాపూర్, కొల్లూరు వంటి అల్ట్రా-లగ్జరీ హబ్‌లలో ఏకధాటిగా అరడజనుకు పైగా మెగా ప్రాజెక్టులను మార్కెట్లోకి వదలింఈ స్వల్ప వ్యవధిలోనే తెల్లాపూర్‌లో 8.2 ఎకరాల్లో 36 అంతస్తుల వేవ్ , కొల్లూరులో కోట్ల రూపాయల విలువైన లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ సేజ్ , నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 60 అంతస్తులకు పైగా ప్లాన్ చేసిన భారీ టవర్ల సింక్, అదే ప్రాంతంలో 63 అంతస్తుల ట్విన్ టవర్ల నోవా , కోకాపేట్ ప్రైమ్ జోన్‌లో 9.4 ఎకరాల్లో 58 అంతస్తుల నాలుగు స్కైస్క్రాపర్లతో కూడిన లింక్ వంటి భారీ వెంచర్లు వరుసకట్టాయి. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా పేరుగాంచిన కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో ఒక్కో ఎకరం ధర వంద కోట్ల రూపాయలకు పైగా పలుకుతుంటే.. పదుల కొద్దీ ఎకరాల భూములను సమీకరించేందుకు వేల కోట్ల మూలధనం ఎక్కడి నుంచి వచ్చిందన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో పాతుకుపోయిన దిగ్గజ డెవలపర్లు సైతం ఒక్కో మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి ఆచితూచి అడుగులు వేస్తుంటే.. రాఘవ గ్రూప్ మాత్రం ఏకంగా 60 అంతస్తుల ఆకాశహర్మ్యాలను లెక్కలేనన్ని నిర్మించే స్థాయికి ఎలా చేరింది? అన్నది సగటు ప్రజలకు వచ్చే సందేహం.అంతేకాకుండా, అంతస్తుల అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్సులు, రెరా ఆమోదాలు, మున్సిపల్ శాఖ నుంచి 60 అంతస్తుల ఎత్తుకు సంబంధించిన ప్రత్యేక జీవోలు ఇంత శరవేగంగా ఎలా మంజూరవుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్నత హోదా, భూములు-లేఅవుట్లను నియంత్రించే రెవెన్యూ, మున్సిపల్ అధికార యంత్రాంగంపై ఉన్న పట్టు వల్లే ఈ అనుమతులు క్షణాల్లో దూసుకుపోతున్నాయా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్లియరెన్సుల కోసం సాధారణ బిల్డర్లు ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉన్న వేళ.. కేవలం ఒకే ఒక్క గ్రూప్‌కు చెందిన భారీ ప్రాజెక్టులకు మాత్రం రెడ్ కార్పెట్ ఎలా పరుస్తున్నారన్న దానికి సమాధానం అందరికీ తెలిసే ఉంటుంది.

వెస్ట్ బైపాస్ లో కారు దగ్ధం..నలుగురు సజీవ దహనం

విజయవాడ,విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో ఘోర ప్రమాదం జరిగింది, ఒక ఈవీ కారు డివైడర్ను ఢీకొని పూర్తిగా తగలబడిపోయింది. కారులో మంటలు చెలరేగి నలుగురు సజీవదహనం అయ్యారు. వారంతా స్పాట్లోనే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి పరిస్థితి విషమంగా వుంది. వీరంతా నంబూరులో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు నున్న, నంబూరు వాసులుగా గుర్తించారు. మృతుల్లో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి అరుణ వున్నారు. మృతుల్లో మరో చిన్నారితో పాటు నంబూరుకు చెందిన తిగురు విజయ ను గుర్తించారు. క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

రాహుల్ దిష్టిబొమ్మ దహనం..మహిళా మోర్చా అతి చేష్టలు

న్యూఢిల్లీ,రాజకీయాల్లో విమర్శలు అయినా ఏ రకమైన చర్యలు అయినా హుందాగా ఉండాలి. తాము చేసే కార్యక్రమాలు జనాలు అంతా చూస్తున్నారు అన్న ఆలోచన ఉండాలి. వ్యతిరేకతను నిండా పెట్టుకుని చేసే అతి చేష్టల వల్ల అవతల లక్ష్యంగా చేసుకునే నాయకులకు పోయేది ఏమీ ఉండదు, కానీ ఈ రకంగా కార్యక్రమాలను నిర్వహించిన వారికీ వారితో పాటు వారు ఉన్న పార్టీకి సైతం ఇరకాటంలో పడుతుంది. . ఇపుడు బీజేపీ మహిళా మోర్చా అతి ఉత్సాహం ఏకంగా పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టినట్లుగా ఉందని అంతా అంటున్నారు. ఏదో చేయబోయి మరేదో అయింది అని అంతా అన్ని వేళ్ళూ బీజేపీ వైపు ఎత్తి చూపిస్తున్నారు.

తీరు అభ్యంతరకరం :

ఇక చూస్తే కనుక జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్, కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ అంగోమ్‌చా బిమోల్ అకోయిజాంపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో మధ్యప్రదేశ్ లోని సాత్నాలో బీజేపీ మహిళా మోర్చా నేతలు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం అయితే తీవ్ర వివాదంగా మారింది. రాహుల్ దిష్టిబొమ్మను తగలబెట్టిన తీరే ఎబ్బెట్టుగా ఉంది. చూసేవారికి కూడా అది ఇదేమిటి అనిపించేలా ఉంది. దాంతో ఈ తరహా అభ్యంతరకర వైఖరి నిరసన పట్ల కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ నేతలపై పెద్ద ఎత్తున మండిపడుతున్నాయి. జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్, ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ వ్యవహారంలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మౌనం వహించడాన్ని తప్పుబడుతూ పలు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు నిరసనలు వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ తరహా చర్యలు రాజకీయాన్ని దిగజార్చేలా ఉన్నాయని మహిళా భద్రత అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నాయి. దానితో పాటు మధ్యప్రదేశ్ లో అయితే రాహుల్ దిష్టి బొమ్మను దహనం చేస్తూ మహిళా మోర్చా కార్యకర్తలు ప్రవర్తించిన తీరు అభ్యంతరంగా ఉంది అని కాంగ్రెస్ ఫైర్ అవుతోంది.

మ్యాటర్ ఇదీ మరి :

మాజీ ప్రొఫెసర్, కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ అంగోమ్‌చా బిమోల్ అకోయిజాం లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ ని బీజేపీ టార్గెట్ చేస్తోంది. విశ్వవిద్యాలయంలోని సుమారు 11 మంది విద్యార్థినులు ఆయనపై చేసిన



లైంగిక వేధింపుల ఫిర్యాదులపై జేఎన్‌యూ అంతర్గత కమిటీ సుదీర్ఘ విచారణ చేపట్టింది. విచారణలో ఆయన దోషిగా తేలడంతో ఆయనను అక్టోబర్ 9న విశ్వవిద్యాలయ సర్వీసుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక ఇదే విషయం మీద విశ్వవిద్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు ఢిల్లీలోని వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో అక్టోబర్ 11న బిమోల్ అకోయిజంపై భారతీయ న్యాయ సంహిత కింద లైంగిక వేధింపులు అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వంటి ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదు అయింది.

రాజకీయ దుమారంగా మారింది :

అయితే ఈ మొత్తం ఈ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ మహిళా ఎంపీల బృందం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి, బిమోల్ అకోయిజంను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేయాలని ఈ కేసును లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి పంపాలని వినతిపత్రం సమర్పించింది. ఆ మీదట దేశవ్యాప్త నిరసనలు మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆరోపణలను బిమోల్ అకోయిజం పూర్తిగా తోసిపుచ్చారు. తనపై జరుగుతున్న చర్యలను రాజకీయ కక్షసాధింపుగా ఆయన అభివర్ణించారు. కనీసం తన వివరణ ఇచ్చుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. కోర్టును ఆశ్రయిస్తానని చెబుతూ తనపై వచ్చిన ఆరోపణలు నిజమని రుజువైతే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన సవాల్ చేశారు. ఈ క్రమంలో బీజేపీ నిరసనలు చేపట్టడం రాజకీయంగా

మరో కేంద్ర మంత్రి రాజీనామా కొత్త టీం ఎప్పుడు?

న్యూఢిల్లీ,కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ హఠాత్తుగా తన పదవితో పాటు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం కలకలం రేపింది. తమిళనాడులో బిజెపి మూలాలను పటిష్టం చేసేందుకు, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. సాధారణ రోజు కూలీల కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రధాని మోదీ మంత్రివర్గంలో భాగస్వామ్యం కల్పించడం గొప్ప గౌరవమని, ఇకపై పార్టీ ఆర్గనైజేషన్‌కు తన సమయాన్ని కేటాయిస్తానని ఎక్స్ వదికగా వేసిన పోస్ట్‌లో మురుగన్ స్పష్టం చేశారు.మురుగన్ వైదొలగడం కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదని, రాబోయే రోజుల్లో మోదీ 3.0 సర్కార్‌లో జరగబోయే భారీ మంత్రివర్గ విస్తరణ కు ఇది ప్రధాన సంకేతమని భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేంద్ర మంత్రివర్గంలో పలు కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర మంత్రులు రవ్‌నీత్ సింగ్ బిట్టూ, జార్జ్ కురియన్ తమ పదవులకు రాజీనామా చేయగా, హర్దీప్ సింగ్ పురీ, బి.ఎల్. వర్మ వంటి సీనియర్లను పార్టీ రాజ్యసభకు పునరుద్ధరించలేదు. మరోవైపు సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రాను దిల్లీ బిజెపి అధ్యక్షుడిగా నియమించడంతో ఒక వ్యక్తికి ఒకే పదవి నిబంధన ప్రకారం ఆయన కూడా మంత్రిపదవి నుంచి తప్పుకోనున్నారు.ఇలా దాదాపు అరడజనుకు పైగా కేంద్ర మంత్రి పదవులు ఖాళీ కావడంతో, ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో భారీ రీ-షఫుల్‌కు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, అలాగే 2029 సార్వత్రిక ఎన్నికల వ్యూహాలకు అనుగుణంగా కేంద్ర క్యాబినెట్‌లో ప్రాంతీయ, సామాజిక



సమతుల్యతను దెబ్బతినకుండా చూసేందుకు బిజెపి అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని నింపేలా స్థానిక నాయకులను సంస్థాగత బాధ్యతల్లోకి మళ్లిస్తూ, లోక్‌సభ సభ్యులుగా ఉన్న కొందరు సీనియర్లకు కేంద్రంలో అవకాశం కల్పించవచ్చని ప్రచారం సాగుతోంది.మురుగన్ లాంటి సీనియర్ నేతలను తిరిగి క్షేత్రస్థాయికి పంపి, కేంద్రంలో ఖాళీ అయిన స్థానాలను కొత్త ముఖాలతో భర్తీ చేసేందుకు వీలుగా దిల్లీ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు, పార్టీ యంత్రాంగాన్ని రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం చేయడమే లక్ష్యంగా మోదీ-అమిత్ షాల ద్వయం ఈ మంత్రివర్గ విస్తరణ వేదికగా కొత్త వ్యూహాలను అమలు చేయబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం



హైదరాబాద్ ,తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు.గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత పథకాల పంపిణీలో సైతం ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి నిబంధనలు లేకుండా లభించిన రైతు బీమా పథకాలు.. కాంగ్రెస్ తెచ్చిన రైతు భరోసా పేరు మార్పుతో పాటు ఆంక్షలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సాగులో లేని భూములు, గుట్టలకు పెట్టుబడి సాయం కట్ చేస్తామని ప్రకటించినప్పటికీ, అసలైన రైతులకు వానాకాలం, యాసంగి పెట్టుబడి సహాయం అందించడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోందని ప్రతిపక్షాలు , రైతు సంఘాలు మండిపడుతున్నాయి.పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' పథకాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు చెక్కులు అందడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అప్లికేషన్లు పెండింగ్‌లో పడిపోయాయని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చినప్పటికీ, పాత ఆర్థిక సహాయం రూ. 1,00,116 అందించడంలోనే నత్తనడక నడవడం ఆర్థిక లోటును తేటతెల్లం చేస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక లోటు, భారీ రుణభారం కారణంగానే సంక్షేమ పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయలేకపోతున్నామని పాలకపక్షం సమర్థించుకుంటున్నప్పటికీ.. ప్రజలకు మాత్రం లబ్ధి వేగంగా అందడం లేదనేది వాస్తవం. బీఆర్ఎస్ హయాంలో లోపాలున్నప్పటికీ పథకాలు నిరంతరాయంగా అందేవని, కానీ ఇప్పుడు నిధుల కొరత సాకుగా చూపి ఆలస్యం చేస్తున్నారనే భావన పల్లెల్లో వ్యక్తమవుతోంది. రాజకీయంగా ప్రత్యర్థులను కార్నర్ చేయడంలోనూ, పట్టు నిలుపుకోవడంలోనూ నిరంతరం బిజీగా ఉంటున్న రేవంత్ రెడ్డి.. గ్రౌండ్ లెవెల్ అడ్మినిస్ట్రేషన్‌పై అదేస్థాయి దృష్టి పెట్టలేకపోతున్నారనేది ఎక్కువ మంది అభిప్రాయం. ప్రతిపక్షాలపై విమర్శలతో సమయం గడపడం కంటే, ప్రజలకు నిత్యావసరాలుగా మారిన సంక